# తొలి వెలుగు

మంగళవారం, 28 సెప్టెంబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## అందరికీ హెల్త్ ఐడీ కార్డ్




ఢిల్లీ, తొలివెలుగు:ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ను ప్రధాని మోడీ ప్రారంభించారు.ఈ స్కీమ్ కింద ప్రతీ భారతీయుడికి డిజిటల్ హెల్త్ ఐడీ కార్డుని ఇవ్వనున్నట్లు తెలిపారు.నూతన టెక్నాలజీ ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్నఆసుపత్రులు డిజిటల్ అయి ఒకదానితో ఒకటి అనుసంధానం చేయబడతాయని వివరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నవభారతం..నా స్వప్నం



ఢిల్లీ, తొలివెలుగు:

ఢిల్లీలో నూతన పార్లమెంట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు ప్రధాని మోడీ.ఓ గంటపాటు అక్కడే ఉండి పనుల పురోగతిపై అటూఇటూ తిరుగుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎలా ఉన్నారు..పని ఎలా జరుగుతోందని కార్మికులను పలకరించారు.ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# యుద్ధభేరి

## ఢిల్లీపై తిరగబడ్డ ప్రతిపక్షం





నాటి భారత్ బంద్ లో మంత్రి కేటీఆర్ స్వయంగా పాల్గొని నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరారని..మరి ఇప్పుడెందుకు దూరంగా ఉన్నారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.కేసీఆర్ మోడి వైపు వెళ్లిపోయారని,ఇక్కడ రైతులు,జనం అంతా బందలో ఉంటే.. కేసీఆర్ మాత్రం ఢిల్లీలో బీజేపీ నేతలతో విందులో ఉన్నారని మండిపడ్డారు.

**ఢిల్లీ, హైదరాబాద్, తొలివెలుగు:**

కేంద్రం తెచ్చిన మూడు కొత్త వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ 40 రైతు సంఘాలు కలిసి ఏర్పడ్డ సంయుక్త కిసాన్ మోర్చాఇచ్చిన భారత్ బంద్ మరోసారి సక్సెస్ అయ్యింది. రైతు సంఘాలకు మద్ధతుగా దేశంలో ప్రతి చోట బంద్ ప్రభావం కనిపించింది.ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలున్న చోట బంద్ సంపూర్ణం కాగా,ఇతర చోట్ల అఖిలపక్ష కూటములు బంద్‌ను విజయవంతం చేశాయి.బంద్‌తో దేశరాజధాని ఢిల్లీ ట్రాఫిక్ జాంలతో నరకాన్ని తలపించింది.సెంట్రల్ ఢిల్లీ, నోయిడా,గుర్గావ్ రూట్స్‌అన్నివేలాది వాహనాలతో కనిపించాయి. రాజధాని లోకి రైతులు ప్రవేశించే అవకాశం ఉం దన్ననిఘా వర్గాల హెచ్చరికలతో పోలీ సులు ప్రతి వాహనాన్ని తనిఖీచేశాకే అనుమతించారు.బంద్‌కు కాంగ్రెస్,లెఫ్ట్,బీఎస్పీ,ఎస్పీ, ఆప్, వైసీపీ, టీడీపీ, డీఎంకే సహా మొత్తం20పార్టీలు మద్ద తిచ్చాయి.ఏపీలో అధికార, విపక్ష పార్టీలు మద్దతుకు సంపూర్ణ మద్దతివ్వటంతో బంద్ ఫుల్ సక్సెస్ అయ్యింది. ఎక్కడి బస్సులు అక్కడే నిలిచిపోయాయి.లారీల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- సాగుచట్టాలపై మరోసారి కదం..
- బంద్ ప్రతిపక్ష రాష్ట్రాల్లో సంపూర్ణం
- తెలంగాణలో టీఆర్ఎస్ దూరం
- ఉప్పల్‌లో రేవంత్,తమ్మినేని అరెస్ట్
- జనం బంద్‌లో..సారు ఢిల్లీ విందులో
- కేసీఆర్ తీరుపై మండిపడ్డ రేవంత్
- ఢిల్లీలోనరకం..ట్రాఫిక్ మయం
- ముట్టడి భయంతో..ఆంక్షలు










# ముసురు.. వణుకు





**హైదరాబాద్, తొలివెలుగు:**

గులాబ్ తుపాన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ముఖ్యంగా ఉత్తర తెలంగాణ అంతటా వానలు దంచికొడు తున్నాయి. హైదరాబాద్‌లోనూ గంటకోసారి ఏదో చోట కుండపోతపడుతూనే ఉంది. తుపాను తీవ్రత వాయుగుండగా బలహీనపడినప్పటికీ..వర్షాలతీవ్రత మాత్రం తగ్గడం లేదు.రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవలే వర్షాలు కురిసి ఉండటంతో..చెరువులు,కుంటలు నిండి పోయాయి. వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



# ఏపీ విలవిల

విశాఖపట్నం, తొలివెలుగు:

గులాబ్ తుపాను దెబ్బకు ఏపీ విలవిలలాడుతోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వణికిపోతోంది. కళింగపట్నం దగ్గర తీరందాటిన తుపాను.. క్రమంగా తీవ్రత తగ్గి వాయుగుండంగా మారింది. ఇంకొన్ని గంటల్లో బలహీన పడి అల్పపీడనంగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/



## షా–కేసీఆర్..మూడోస్సారి



ఢిల్లీ, తొలివెలుగు: తెలంగాణ రాజకీయాల్లో సంచలనం జరగబోతుందా?రాజకీయంగా కీలకమైన నిర్ణయానికి బీజేపీ–టీఆర్ఎస్ లు సిద్ధమవుతున్నాయా..?ఒకే నెలలో కేంద్రమంత్రి, బీజేపీ కీలక నేత అమిత్ షాతో సీఎం కేసీఆర్ మూడోసారి భేటీ కావటం ఇవే ప్రశ్నలకు తావిస్తోంది.ఈ వరుస భేటీలు ఏదో జరగబోతున్నాయన డానికి సంకేతంగా విశ్లేషకులు,టీఆర్ఎస్ శ్రేణులు సైతం భావిస్తున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నాలుగు ఓట్లకే రూ.లక్ష

**కమలాపురం, తొలివెలుగు:**



హుజురాబాద్‌లో నాలుగు ఓట్లుంటే చాలు లక్ష ఇచ్చేందుకు కూడా టీఆర్ఎస్ రెడీగా ఉందని మాజీ మంత్రి ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ ఇప్పటికే 2000 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.కమలాపురం మండలంలో పెటిక ఆశీర్వాద సభలో మాట్లాడిన ఆయన నా మిత్రుడు హరీష్ నన్ను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు.రాష్ట్రంలో దసరా పండుగ చేసుకునేందుకు మరో 20రోజులుంటే,హుజురాబాద్‌లో మాత్రం నాలుగు నెలలుగా ప్రతిరోజు పండుగే అన్నట్లు చేశారన్నారు.టీఆర్ఎస్ పార్టీ హుజురాబాద్‌లో గెలుపు కోసం చేస్తున్న ప్రచారాలు, ఇస్తున్న హామీలు చూసి ఇక్కడి ప్రజలు సిగ్గుపడుతున్నారని ఈటల అన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# బాధ్యులెవరు..?

**ఇంజనీర్ మృతదేహం లభ్యం**

**హైదరాబాద్, తొలివెలుగు:**

హైదరాబాద్ మణికొండలో డ్రైనేజీలో పడి గల్లంతైన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఆచూకీ దొరికింది.నెక్నాంపూర్ చెరువులో రజనీకాంత్ మృతదేహం లభ్యమైంది.జేసీబీసాయంతోచెరువు లోని గుర్రపు డెక్కను తొలగిస్తుండగా మృతదేహం బయటపడింది. రజనీ కాంత్ కోసం రెండ్రోజులుగా సుమారు వంద మంది వరకు



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# డాక్టర్లు ఫుట్ బాల్సా..?

## • కేంద్రంపై సుప్రీం ఫైర్

**ఢిల్లీ, తొలివెలుగు:** పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్స్ ఎంట్రెన్స్ టెస్ట్– NEET-SS విషయంలో కేంద్రం తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.మీరు,మీ అధికారులు ఇష్టం వచ్చినట్లు ఆడుకోవటానికి.. డాక్టర్లేమి ఫుట్ బాల్స్ కారు,మీ పవర్ గేమ్‌కు వారిని బలి చేయ వద్దంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ విషయంలో పేపర్ లో చివరి నిమిషంలో మార్పులు చేర్పులు చేయటం పై40మంది డాక్టర్లు సుప్రీంను ఆశ్రయించారు.జనరల్ మెడిసిన్ అభ్యర్థులకు మేలుచేసేలా పేపర్‌ను చివరినిమిషంలో మార్చారని, ఇది స్పెషలిస్టులకు తీవ్ర అన్యాయం చేస్తుందని సుప్రీం దృష్టికి తెచ్చారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సర్కార్ ఆక్షన్.. కోర్టు రియాక్షన్




Telangana State Industrial Infrastructure Corporation



**హైదరాబాద్, తొలివెలుగు:**

దురాశ దుఃఖానికి చేటు అని తెలిసినా..తెలంగాణ సర్కార్ పదే పదే అదే అత్యుత్సాహానికి పోతోంది. అధికార బలంతో ఏం చేసినా చెల్లుతుందిలే అనుకుని వివాదాస్పద భూములవ్యవహారంలో ముందుకెళ్లి..బొక్కబోర్లపడుతోంది.గతప్రభుత్వాలు ఎదుర్కొన్న చేదుఅనుభవాలు కళ్లముందే కనిపిస్తున్నా..మొండిగా వ్యవహరిస్తూ తీవ్రవిమర్శల పాలవుతోంది.చివరికికోర్టులతో మొట్టికాయలు తింటేగానీ..సెట్‌రైట్ కావడం లేదు. పుప్పాలగూడ,ఖానామెట్‌లో వివాదాస్పద భూముల వేలంపై హైకోర్టు స్టేవిధించడంతో..సర్కార్‌కు దిమ్మ తిరిగినట్టయింది. ముందు వెనకా చూడకుండా వివాదాస్పద భూములను వేలం వేసి ఇప్పటికీ ప్రభుత్వం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- సర్కారువారి వేలం వెర్రి మారదా!
- ఆ భూముల అమ్మకంపై అంత జోరెందుకు?
- కొనేవారికి భరోసా ఏది?
- 27,28 తేదీల ఆక్షన్ రద్దు
- పుప్పాలగూడ,ఖానామెట్ భూముల వేలంపై స్టే
- కోకాపేట భూములపై వేలాడుతున్న కత్తి

## అప్పుకు కేటీఆర్ కొత్త అర్థం

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో అప్పులు ఎక్కువవుతున్నాయన్న ప్రతిపక్షాల విమర్శలకు మంత్రి కేటీఆర్ కొత్త అర్థం చెప్పారు. సిటీ కోసం తెచ్చి పెడుతున్న ఖర్చును అప్పులుగా చూడవద్దని.. ఇవి అప్పులు కావు భవిష్యత్ కోసం పెట్టే పెట్టుబడి అని అసెంబ్లీలో కామెంట్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నిర్మాత వెంకట్ కన్నుమూత

హైదరాబాద్, తొలివెలుగు:ప్రముఖ నిర్మాత ఆర్ఆర్ వెంకట్ కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. దీనికి సంబంధించి చికిత్స పొందుతూ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. వెంకట్ మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలియజేశారు. ఆర్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్ పై అనేక సూపర్ హిట్ చిత్రాలు నిర్మించారు వెంకట్. సామాన్యుడు మూవీతో ఆయన ప్రస్థానం మొదలైంది. కిక్,డాన్ శీను,మిరపకాయ్, ప్రేమ కావాలి, బిజినెస్ మాన్,ఢమరుకం వంటి మంచి సినిమాలను నిర్మించారు. ఓ హాలీవుడ్ మూవీని కూడా తీశారు.

## తొలిసారి సున్నా మరణాలు

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో తొలిసారి కరోనా మరణాలకు బ్రేక్ పడింది. రెండో దశ మొదలైన తర్వాత మొదటిసారి రాష్ట్రంలోరోజువారీ మరణాలు సున్నాగానమోదయ్యాయి. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 170 కొత్తకేసులు వెలుగుచూడగా.. ఒక్క మరణం కూడా సంభవించలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య హొ4,612 గా ఉంది. మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్రంలో ఇప్పటివరకు 6.65 లక్షలకు మంది కరోనా సోకింది. మరణాల సంఖ్య 3,912 గా నమోదైంది. ఆదివారం మొత్తం 259 మంది రోగులు కోలుకోగా.. మొత్తం రికవరీ అయిన వారి హొసంఖ్య 6.56 లక్షలకు పెరిగింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అదుపులోకి కరోనా..

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా అదుపులోకి వస్తున్నట్లే కనిపిస్తోంది. గత 24 గంటల్లో 11,65,006 మందికి పరీక్షలు జరపగా..26,041 మందికి పాజిటివ్ అని తేలింది. 276 మంది చనిపోయారు. దీంతో ఇప్పటిదాకా మృతి చెందిన వారి సంఖ్య 4.47 లక్షలకు చేరింది. రికవరీ రేటు 97.78 శాతానికి పెరిగింది. కొత్తగా 29,621 మంది వైరస్ నుంచి కోలుకున్నారు. దీంతో ఓవరాల్ రికవరీలు 3.29 కోట్లకు చేరాయి. ఇటు టీకా ప్రక్రియ దేశంలో వేగంగా కొనసాగుతోంది. ఇప్పటిదాకా 86 కోట్ల మందికి వ్యాక్సిన్ అందించారు. గత24గంటల్లో 38.18 లక్షల మందికి టీకా వేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అప్రమత్తంగా వుండాలి:చంద్రబాబు

మంగళగిరి, తొలివెలుగు: గులాబ్ తుపాను నేపథ్యంలో ఏపీ ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు మాజీ సీఎం చంద్రబాబు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారని..బలమైన గాలుల కారణంగా రైతులు నష్టపోయారని చెప్పారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు తుపాను పరిస్థితిని అంచనా వేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని..కరెంట్ సరఫరాకు ఆటంకం కలుగకుండా చూడాలని చెప్పారు. ముందస్తు చర్యలు చేపట్టి నష్టాన్ని నివారించాలని సూచించారు. తుఫానుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తమ వంతుగా సాయం అందజేయాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు చంద్రబాబు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కుప్పకూలిన భవనం..!

బెంగళూరు, తొలివెలుగు: కర్నాటకలో మూడంతస్తుల భవనం కుప్పకూలింది. ప్రమాదాన్ని ముందుగా గుర్తించడంతో ప్రాణనష్టం తప్పింది. బెంగళూరులో జరిగిందీ సంఘటన. భవనం ఓవైపునకు ఒరిగి ఉండటాన్ని గమనించిన స్థానికులు..ఏ క్షణంలోనైనా కూలుతుందేమోనని ఫైర్ సిబ్బందికి ఫోన్ చేశారు. అధికారులు కూడా స్పాట్‌కు చేరుకుని అందులో ఉన్నవారిని బయటకు తీసుకొచ్చారు. అందరూ బయటకు వచ్చిన తర్వాత బిల్డింగ్ కూలింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# యూటర్న్ మాస్టర్



**హైదరాబాద్, తొలివెలుగు:**

భారత్ బంద్‌కు మద్దతివ్వక పోగా.. బంద్‌ను ఫెయిల్ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఏపీ సహా చాలా రాష్ట్రాల్లో అధికార పార్టీ సైతం బంద్‌కు సహకరిస్తూ,ప్రభుత్వం తరఫున ఇబ్బంది పెట్టకుండా ఉంటే సీఎం కేసీఆర్ మాత్రం తెలంగాణలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడంటూ అఖిలపక్ష నేతలు మండిపడుతున్నారు. గతంలో ఇవే రైతు సంఘాలు భారత్ బంద్ కు పిలుపునిస్తే...మంత్రులను సైతం రోడ్డు మీద నిరసనలకు పంపిన కేసీఆర్, ఇప్పుడు ఎందుకు మద్దతివ్వటం లేదని ప్రశ్నిస్తున్నారు. మీ యూటర్న్ కు కారణం ఎంటో చెప్పాలని...బీజేపీ అంతగా భయపెట్టిందా అనిమండిపడుతున్నారు.





రైతుల కోసం తెచ్చిన కొత్త సాగు చట్టాలు రైతులకు ఉరితాళ్లుగా మారుతాయని చెప్పిన టీఆర్ఎస్, కేసీఆర్...ఇప్పుడెందుకు వాటికి మద్దతిస్తున్నారని నిలదీస్తున్నారు. వరి వేస్తే ఉరే అంటూ ఇటీవల కేసీఆర్ ప్రకటన చేశారు..కానీ ఓవైపు లక్షల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులంటున్నారు,వరి వేయకుండా నీరుండి ఏం లాభం అని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ విధానాలన్నీ యూటర్న్ విధానాలని,మాట మీద నిలబడని సీఎం కేసీఆర్ అంటూ మండిపడుతున్నారు. తియ్యటి మాటలతో రైతులను మోసం చేస్తున్న మోడీకి కేసీఆర్ తోడయ్యారని..రైతన్నంతా కలిసి కేసీఆర్‌కు బుద్ధిచెప్తారని హెచ్చరిస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- కేసీఆర్‌పై రైతు సంఘాల ఫైర్
- భారత్ బంద్ ను ఎందుకు అడ్డుకున్నారు!
- సాగుచట్టాలు రైతులకు ఉరితాల్లు అనలేదా!
- గతంలో రైతుల డిమాండ్స్‌కు మద్దతిచ్చారుగా!
- బీజేపీ అంటే భయమెందుకు కేసీఆర్..?

## వర్షంలో.. వ్యాక్సిన్ కోసం



హైదరాబాద్, తొలివెలుగు:గులాబ్ తుపాను ప్రభావంతో తెలంగాణ అంతటా వర్షాలు పడుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌ను ముసురు కమ్మేసింది. అయినా జనం మాత్రం కరోనా వ్యాక్సిన్ కోసం ఒక్కసారిగా ఎగబడ్డారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా.. వ్యాక్సింగ్ కోసం క్యూలు కట్టారు. కూకట్‌పల్లి ఆస్బెస్టాస్ కాలనీలోని బస్తీ దవాఖానలో గొడుగులు పట్టుకుని క్యూలైన్ లో నిలబడ్డారు. కరోనాను అదుపులోకి తెచ్చామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం..వ్యాక్సినేషన్ సెంటర్ దగ్గర మాత్రం కనీసం ఏర్పాట్లు చేయలేదని జనం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## లాఠీ పవర్@ తెలంగాణ

**గద్వాల్, తొలివెలుగు:**



లాఠీ చేతిలో ఉంటే చాలు..ఎవరిని పడితే వారిని ఏమైనా చేసే లైసెన్స్ వచ్చినట్టే రెచ్చిపోతున్నారు తెలంగాణలో కొందరు పోలీసులు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని తరచూ ఏదో ఒక చోట అమాయకులను చితక బాదుతున్న ఘటనలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. తాజాగా జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి ఎస్సై బాగోతం వెలుగులోకి వచ్చింది. కర్నూలు పాతబస్తీకి చెందిన లక్ష్మణ్ తన స్నేహితుడితో కలిసి వ్యక్తిగత పనిమీద రాజోలికి వెళ్లాడు. పనయ్యాక హొటల్‌లో తినేందుకు ప్యాక్‌చేసుకుని ఊరి వెలుపల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అంతా మీ ఇష్టమేనా?

**హైదరాబాద్, తొలివెలుగు:**



అసెంబ్లీకి ఎలా వెళ్లాలనేది ఎమ్మెల్యేలుగా మా ఇష్టం..మా హక్కులను కాలరాస్తూ సభకు హాజరుకాకుండా పోలీసులు అడ్డుకున్నారని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఆరోపించారు. శాంతియుతంగా,ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెళ్తే..తమను అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో, రాష్ట్రంలో పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు,నిత్యావసర ధరలపై నిరసన చేస్తున్నకాంగ్రెస్ నేతలను అడ్డుకోవటంపై భట్టి మండిపడ్డారు. రవాణా వ్యవస్థను భరించలేని పరిస్థితి ఉందని ప్రభుత్వానికి చెప్పడం కోసం గుర్రపు బండిపై వెళ్తే అడ్డుకున్నారన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# చేతికి.. చేయిస్తున్నారు

**లక్నో, తొలివెలుగు:**





ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌కు కొత్త తలనొప్పులు ఎదురవుతున్నాయి. ఏడాదిలో ఎన్నికలుండగా.. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రంలో కనీస ప్రభావం చూపేందుకు ప్రణాళికలు రచిస్తున్న కాంగ్రెస్ కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో కీలకమైన బ్రహ్మణ ఓటు బ్యాంకును కాంగ్రెస్‌కుమళ్ళించేనేతలంతా ఇప్పుడు పార్టీకి గుడ్ బై చెప్తున్నారు. కాంగ్రెస్ తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉన్న రీటాబహుగుణ జోషి, జితన్ ప్రసాద్ ఇప్పటికే బీజేపీ గూటికి చేరగా తాజాగా గాంధీకుటుంబానికి వీరవిధేయుడిగా ఉన్న లలిత్ త్రిపాఠి కూడా ఇప్పుడు పార్టీకి గుడ్ బై చెప్పటం యూపీ కాంగ్రెస్ కు ఇబ్బందిగా మారింది. లలిత్ త్రిపాఠీ తాత కాంగ్రెస్ తరఫున యూపీ సీఎంగా,కేంద్రమంత్రిగా పనిచేశారు. ఓవైపు యూపీలో పట్టు సాధించాలన్న కసి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కేటీఆర్‌కు జైలు తప్పదు..!

**ఇల్లంతకుంట, తొలివెలుగు:**





సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిప్పులు చెరిగారు. అసలు రాష్ట్రంలో ఇవాల్టి ఈ దయనీయ పరిస్థితులకు తండ్రీ కొడుకులే కారణం అంటూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం కేటీఆర్ ను బొక్కలో తోయించేది ఖాయమని హెచ్చరించారు. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు కేవలం కేటీఆర్ కారణమని ఆరోపించారు. అటు.. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరి వేస్తే ఉరే గతి అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలనూ బండి సంజయ్ తప్పు పట్టారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎలాంటి సంబంధమూ లేదని అన్నారు. రైతులు పండించే వరి ధాన్యాన్ని కేంద్రమే డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తోందన్నారు. ఈ విషయంలో కేసీఆర్ బ్రోకర్ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులు పండించే వరి ధాన్యాన్ని పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని ప్రకటించిన బండి సంజయ్ ఈ విషయంలో తప్పుదోవ పట్టిస్తున్న కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'దళిత బంధు స్కీం కొత్తది కానేకాదని..నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం

- అధికారంలోకి వస్తే అదే పని
- అగ్గిమీద గుగ్గిలమైన బీజేపీ చీఫ్
- ఇంటర్ పిల్లల చావుకు కేటీఆరే కారణం
- ధాన్యం కొనుగోలులో కేసీఆర్ బ్రోకర్ మాత్రమే
- కేంద్రమే ధాన్యం కొనుగోలు చేస్తుంది
- ఆ బాధ్యత నాది..రాష్ట్రానికి కేసీఆర్ సారీ చెప్పాలి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## గడ్డం కత్తిరిస్తే జైలే



**కాబూల్, తొలివెలుగు:** ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు తమ పాలనేంటో చూపించేస్తున్నారు. ఒక్కో అంశంపై ఒక్కో రోజు కొత్త కొత్త ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేస్తూ వస్తున్నారు. ఇస్లాంకు అనుగుణంగా తమ పాలన ఉంటుందని ప్రకటించిన తాలిబన్లు... తాజాగా సెలూన్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హెల్మాండ్ ప్రావిన్స్ కు వార్నింగ్ ఇస్తూ స్థానికులకు గడ్డం ట్రిమ్ చేయవద్దని సూచించారు. కాదని ట్రిమ్ చేస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. గడ్డం కత్తిరించటం అనేది ఇస్లాం చట్టానికి విరుద్ధమన్నతాలిబన్లు,కాబూల్‌లోనూ ఇవే ఆదేశాలు జారీ చేశారు. అమెరికా స్టైల్స్‌ఇక చాలని,గత 20 ఏళ్లుగా ఇష్టం వచ్చినట్లుగా హెయిర్ కట్,గడ్డం చేసుకున్నయువత అంతా ఇక ప్రభుత్వం మాట వినాల్సిందేనని తేల్చి చెప్పేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/